తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం 24 జూలై 2025 | పేజీలు : 08












# నాలాలపై హైడ్రా నజర్

## వరద నిలవొద్దు.. నాలాలు పొంగొద్దు

- కాలువల్లో చెత్త తొలగింపును పరిశీలించిన హైడ్రా కమిషనర్
- ఆర్‌యూబీల వద్ద అప్రమత్తంగా ఉండాలంటూ సూచన

**హైదరాబాద్, జూలై 23 (జనంసాక్షి) :** భారీ వర్షాలు పడుతున్నాయి. అందుకే హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు, మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్‌లు నిత్యం అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. వరద ముంచెత్తే ప్రాంతాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. వరద వచ్చినప్పుడు నాలాల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని, క్యాచ్‌పిట్స్ అన్నీ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. నగరంలో వరద నిలిచే రహదారులతో పాటు కాలువల్లో సిల్ట్ తొలగించే పనులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్‌ఎంసీ స్థానిక అధికారులతో ఆయా ప్రాంతాల్లో తలెత్తుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులతో కూడా మాట్లాడి.. వరద నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

### అనునిత్యం అప్రమత్తంగా ఉండాలి

మియాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, ఆరాంఘర్ చౌరస్తా, కాటేదాన్ ప్రాంతాలతో పాటు రాజ్‌భవన్ మార్గాలలో నీట మునుగుతున్న రహదారులను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. కొత్తగూడ చౌరస్తాలో ఇటీవల వరద నీరు నిలిచిన ఆర్‌యూబీ వద్ద తీసుకున్న చర్యలను పర్యవేక్షించారు. అక్కడ ఆటోమేటిక్ డీ వాటరింగ్ పంపులు పని చేయకపోవడంతో గత శనివారం నీరు నిలిచిందని.. ఇప్పుడా ఇబ్బంది లేదని తెలిపారు. అవి పని చేస్తున్నా.. యిక్కడ హైడ్రా పంపులు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం ప్రదర్శించ వద్దని.. అను నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. గచ్చిబౌలిలోని ఇంద్రా కాలనీలోని లోతట్టు ప్రాంతమైన గమన్ ఆసుపత్రి చేరువలో భారీ ఎత్తున నీరు నిలవడానికి గల కారణాలను పరిశీలించారు. నడుము లోతు నీళ్లు నిలిచపోయి రాకపోకలు బంద్ అయినట్టు సమాచారం అందగానే హైడ్రా సిబ్బంది ఇంజిన్లు పెట్టి నీటిని బయటకు పంపారు. అక్కడ కాలువను కబ్జా చేయడంతో ఈ పరిస్థితి వచ్చిందని.. వెంటనే కాలువ విస్తరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### కాలువను వెంటనే విస్తరించాలి

సోమవారం భారీ వర్షం కురవడంతో ఆరాంఘర్ చౌరస్తా వద్ద నీరు నిలిచిన ఆర్‌యూబీని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. అక్కడ నేచురల్‌గా ఉన్న వరద కాలువ సామర్థ్యం సరిపోకపోవడతో ఇబ్బంది తలెత్తింది. ఇక్కడ మోటార్లను ఏర్పాటు చేసి నీటిని ఎప్పటికప్పుడు తోడాలని సూచించారు. అలాగే జూపార్కుకు వెళ్లే వంతెన కింద కాటేదాన్ ప్రాంతంలో పైనుంచి వచ్చే వరద నీటికి సరిపడా కాలువ లేకపోవడంతో ఆ ప్రాంతం నీట మునిగిందని.. వెంటనే ఊర చెరువు వరకూ కాలువను విస్తరించాలని అధికారులను ఆదేశించారు. బయోడైవర్సిటీ వద్ద వరద నీరు పోటెత్తే ప్రాంతాన్ని జీహెచ్ ఎంసీ కమిషనర్ కర్ణన్, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీబీ గజరావు భూపాల్ తో కలిసి హైడ్రా కమిషనర్ పరిశీలించారు. వంతెనల మీద కూడా నీరు పోయే రంధ్రాల్లో మట్టి చేరకుండా కూడా చూడాలన్నారు.

### ట్రాఫిక్ పోలీసులతో సమన్వయంతో..

నగరంలోని వరద ముప్పు ఉన్న ప్రధాన రహదారుల వద్ద నిరంతరం సేవలందించే స్టాటిక్ టీమ్‌లు ట్రాఫిక్ పోలీసులకు అందుబాటులో ఉండాలని హైడ్రా కమిషనర్ సూచించారు. వరద నీరు నిలవకుండా తీసుకునే చర్యల్లో ఇక్కడి స్టాటిక్ టీమ్‌కు చెందిన వారితో పాటు హైడ్రా డీఆర్‌ఎఫ్, ఎంఈటీ టీమ్‌లకు మార్గదర్శకం చేయాలన్నారు. రహదారులపై నీరు నిలవకుండా చూస్తే ట్రాఫిక్ సమస్య కూడా తలెత్తదన్నారు. ఈ పర్యటనలో జీహెచ్ ఎంసీ అధికారులతో పాటు హైడ్రా అధికారులు పాపయ్య, అశోక్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు

- మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు శిక్షణ
- మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి







**రంగారెడ్డి, జూలై 23 (జనంసాక్షి) :** జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో రంగారెడ్డి జిల్లా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు నిర్వహిస్తున్న రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో సాంకేతికతతో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుంది తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలి స్టుల కు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమి అన్ని చర్యలను చెప్పటి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు – మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియా లో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్ ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా, ఫ్యాక్టు చెక్, మొదలగునవి టెక్నికల్ గా ఏలా ఉపయోగించాలో జర్నలిస్టులకు సవివరంగా తెలియజేశారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ, నేర వార్తల సేకరణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు.సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం– 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు,ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, నాయకులు మాజీద్ ,టీయూడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా,కార్యదర్శి మేకల సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ పి.సి. వెంకటేశం, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలుపరచాలి

- **మేడ్చల్ జిల్లా బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి**

**నిజాంపేట్ జూలై 23(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను 19 నెలలు గడిచిన అమలు పరచడం లేదని మేడ్చల్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు అధ్యక్షులు గోనెమల్లారెడ్డి, రూరల్ జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో వరంగల్ రైతు డిక్లరేషన్తో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి, గత 10 నెలలుగా రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల పక్షాన రైతులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వానికి మీ ద్వారా చేయు విజ్ఞప్తి. ప్రధానంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణ మాఫీని అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పి 19 నెలల పాలన పూర్తయినా, నేటికీ 60శాతం మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం విచారకరం అని తెలిపారు.రైతు భరోసా పేరుతో ఎకరాకు ఖరీఫ్, రబీ కలుపుకుని ఏడాదికి రూ.15,000 ఇస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొని, నేటి వరకు కాలయాపన చేసి ఖరీఫ్, రబీకు కలిపి రూ. 12,000 లకు కుదిస్తున్నామని చెప్పి అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు మూడు పంటలకు ఎగనామం పెట్టి, స్థానిక సంస్థల ఎన్నికలలో రైతు వ్యతిరేకతకు భయపడి ప్రస్తుత ఖరీఫ్కు ఎకరాకు కేవలం రూ.6,000 మాత్రమే విడుదల చేయడం అన్యాయం అని తెలిపారు.రాష్ట్రంలో తాము అధికారంలోకి రాగానే సమగ్ర పంటల బీమా పథకాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంటి అధికారంలోకి వచ్చి, 19 నెలల పాలన గడుస్తున్నా నేటీ వరకు పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడం వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. కేంద్రంలో శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన (పంటల బీమా యోజన) పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తేవకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం అని తెలిపారు.వరంగల్ రైతు డిక్లరేషన్లో 10 రకాల పంటలకు బోనస్ ఇచ్చి, రైతాంగానికి అండగా నిలబడతామని చెప్పిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం వడ్లకు మాత్రమే ఇస్తామని, అందునా సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని రైతాంగాన్ని మోసం చేసింది.ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ రైతు డిక్లరేషన్లో పేర్కొన్న హామీలు బేషరతుగా అమలు చేయాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామనీ తెలిపారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి రూరల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి , బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ సీనియర్ నాయకులు పి విక్రమ్ రెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, నల్ల రామచంద్రరెడ్డి , మున్సిపల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎం జంగారెడ్డి , డి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి డి సీతారాం రెడ్డి రైతులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రయివేట్ విద్యాసంస్థల దోపిడిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ శూన్యం

- **జిల్లాలో ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం**

**వికారాబాద్ జులై 23, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాపిత బంద్‌లో భాగంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా బంద్‌ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా ఉపాధ్యక్షుడు తేజ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ శక్తుల అడుగులకు మాడుగులోత్తుతున్నాయని, ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కు లేదని తక్షణమే మంత్రిని నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటా యించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ, సంక్షేమ హాస్టల్‌తో పాటు గురుకు లాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ, 2020 నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ బంద్‌కు సహకరించిన ప్రైవేట్, గవర్న మెంట్ పాఠశాలలు, కళాశాలకు ప్రతి ఒక్కరికి పేరుపే రునా ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రెహాన్ సిద్దు, పాల్గొన్నారు.



## ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్య సంస్థల బంద్ విజయవంతం

**హయత్ నగర్, జులై 23 (జనంసాక్షి):** విద్యరంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హయత్‌నగర్ మండలంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్య సంస్థల బంద్ విజయవం తమైందని, విద్య సంస్థలను మూసివేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వంశీ మాట్లాడుతూ విద్య రంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూరిగా విఫలమయ్యాయని వారు విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టులను తక్ష ణమే భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, 4 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు సాయి, ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు ఉపేందర్, గణేష్, లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు ప్రసన్న, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




## తహసిల్దార్‌కు వినతి పత్రం



**మర్పల్లి జూలై 23 (జనంసాక్షి):** ఉపాధ్యాయుల సంఘాల పోరాట సమితి (టియస్‌పిసి) మూడు దశల పోరాటంలో భాగంగా బుధవారం టీఎస్ యుటిఎఫ్ మర్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ పురుషోత్తం కు మెమొండమ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యారంగ పెండింగ్ సమస్యలను పరిష్కరించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల శాఖ అధ్యక్షుడు కే.రమేష్, ప్రధాన కార్యదర్శి, రవి, కే. మచ్చేందర్, బి. యాదయ్య, సునీల్ కుమార్, పవన్, సూర్య ప్రకాశ్ రెడ్డి, రాజేందర్, సుందరయ్య, నర్సింలు, పాల్గొన్నారు.

## ఉప్పల్ రింగ్ రోడ్డులో అదుపు తప్పిన రెండు కార్లు



**ఉప్పల్ జూలై 23 (జనంసాక్షి):** హైదరాబాద్ ఉప్పల్ రింగ్ రోడ్డులో రెండు కార్లు అదుపు తప్పి బీభత్సం సృష్టించాయి. ఓ ప్రైవేట్ హస్పిటల్‌లో డాక్టర్‌గా పనిచేస్తున్న యువతి నైట్ డ్యూటీ అనంతరం తార్నాక నుండి ఉప్పల్ వైపు వస్తుండగా నిద్రమత్తులో ఉండడంతో బెలేనో కారు అదుపు తప్పింది. దీంతో బెలేనో కారును వెనక నుండి ఇన్నోవా కారు ఢీకొట్టడంతో రెండు వాహనాలు ధ్వంసం అయ్యాయి. దీంతో రెండు బెలూన్లు ఓపెన్ అయ్యి యువతికి ప్రమాదం తప్పింది. యువతిని హాస్పిటల్‌కు తరలించారు.

## రామంతాపూర్‌లో ఇంటికి నిప్పు

- **బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్ జూలై 23 (జనంసాక్షి):** రామంతాపూర్‌లోని ఇందిరానగర్‌కు చెందిన శ్రీనివాస్ ఇంటికి గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. దీంతో ఇంట్లో ఉన్న రెండు ద్విచక్రవాహనాలు కాలి పోయాయి.బాధిత కుటుం బానికి అండగా నిలిచిన పరమేశ్వర్ రెడ్డి విషయం తెలుసు కున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. వెంటనే గుర్తించి నింధితులను అరెస్టు చేయాలన్నారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ ఘటన జరిగినప్పుడు ఎవ్వరు ఇంట్లో లేకపోవడంతో ప్రమాదం తప్పిందని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు వాపోయారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,బుల్లెట్ అశోక్,కశ్మల్లా శంకర్,ఉపేందర్ రెడ్డి, భాస్కర్,సందీప్,అధినారాయణ,బొట్టు రామ్ పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో బోనాలకు భారీగా ఏర్పాట్లు

- **ఆలయాల వద్ద సౌకర్యాలకు రూ.30 లక్షల నిధుల మంజూరు**
- **కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్ జూలై 23 (జనంసాక్షి):** ఉప్పల్‌లో బోనాలకు భారీగా ఏర్పాట్లను చేయనున్నట్లుగా కార్పొరేటర్ మందు ముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.మహంకాళి, పోచ మ్మ ఆలయాలతో పాటు ఇతర ఆలయాల వద్ద కూడా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. బోనాలను పురస్కరించుకొని డివిజన్‌కు రూ.30 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా చెప్పారు.ప్రతి ఆలయం వద్ద లైట్లు, పారిశుద్ధ్యం, మంచినీరు, ఇతర అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు.బుధవారం పలు విభాగాల అధికారులతో కలిసి రజిత పరమేశ్వర్ రెడ్డి డివిజన్ లోని పలు ఆలయాలను సందర్శించి కల్పించాల్సిన సౌకర్యాలను గురించి చర్చించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భాజపా గెలుపే లక్ష్యంగా నూతన కమిటీలు పని చేయాలి

- మణికొండ మున్సిపాలిటీ బిజెపి నూతన కమిటీ ఎన్నిక



**రాజేంద్రనగర్, జూలై23(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ నూతన భాజపా కమిటీని బుధవారం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.అంజన్ కుమార్ గౌడ్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీలను నియమించారు. మణికొండ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులుగా. వి వెంకటచారి, వి.మధు, డి.రాజేష్, సి.సంగీత, ప్రధాన కార్యదర్శి జి.వినోద్, పి. శివం రెడ్డి కార్యదర్శులుగా సరస్వతి, స్రవంతి, ఆనంద్ రావు, కె. తరుణ్ లను కమిటీని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, అసెంబ్లీ ఎన్నికలలో నూతన కమిటీ సభ్యులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, పార్టీని బలోపేతంతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె.సిద్దప్ప, జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, ఓ బిసి మోర్చా కార్యవర్గ సభ్యులు మణికొండ భాజపా అధ్యక్షులు బి.రవి కాంత్ రెడ్డిలు సమావేశంలో ఉన్నారు.

## స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుంటే ఇక రణమే: ఎస్ఎఫ్ఐ



**అబ్దుల్లాపూర్ మెట్, జూలై 23 (జనంసాక్షి):** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తున్నా ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో నెట్టివేస్తున్న విధానాలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి, సెక్రటేరియట్ ముట్టడికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు వంశీ, అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి ఫారుక్ పాషా, నాయకులు సాయి, హరీష్, సూర్య, శివ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నిస్సహాయులను ఆదుకుంటే దైవనుగ్రహం పొందుతుంది: ఆఫ్జల్ ఖాన్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ తన నివాసంలో బుధవారం నిర్వహించిన అన్న దాన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులను ప్రదానం చేసి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. అన్నదాన కార్య క్రమం నిర్వహిస్తు న్నందుకు ఎంతో తృప్తిగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వారికి కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు తెలిపారు. సమాజంలో అందరు సేవా కార్యక్రమాల వైపు ఉండాలని, నిస్సహాయులను ఆదు కుంటే దైవానుగ్రహం పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్‌తో పాటు నాయకులు ఉపాధ్యాయులు పినర్సింహా రెడ్డి, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద బడుగు బలహీనర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, జూలై 23 (జనంసాక్షి):** పేద బడుగు బలహీనర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా చేవెళ్ల పట్టణ, మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు రూ.11 లక్షల3వేల 500ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూధన్ రెడ్డి, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్గారి జనార్దన్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి చేవెళ్ల మున్సిపల్ పట్టణ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్ రెడ్డి, రామచంద్రయ్య గౌడ్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ యూత్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, సహకార సంఘం డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజి ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మియాపూర్ డివిజన్ పరిధిలో

# భూగర్భ డ్రైవింగ్ నేచర్ వ్యవస్థను మెరుగుపరచండి

**శేరిలింగంపల్లి, జూలై 23 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిదిలో భూగర్భద్ర వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని, అవసరమైన చోట పైప్ లైన్ లను మార్చి మురుగునీటి సరఫరా వ్యవస్థను పునరుద్ధరించాల్సిన ఆవశ్యకతను మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఎత్తిచూపారు. ఈ మేరకు మియాపూర్ డివిజన్ పరిధి ముజాఫర్ అహ్మద్ నగర్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బుధవారం జలమండల్ విభాగం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన స్థానికంగా పర్యటించారు. ఇందులో భాగంగా ముజఫర్ అహ్మద్ నగర్ కాలనీ నుండి దీప్తి శ్రీ నగర్ కాలనీ వరకు తలెత్తినటువంటి భూగర్భ డ్రైనేజ్ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజాఫర్ అహ్మద్ నగర్ కాలనీ నుండి దీప్తి శ్రీ నగర్ కాలనీ వరకు తలెత్తినటువంటి డ్రైనేజ్ సమస్యను జలమండలి అధికారులతో కలిసి పరిశీలించి సమస్యను పరిష్కారానికై తగిన సమాలోచనలు చేయడం జరిగిందన్నారు. దీప్తి శ్రీ నగర్ కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీ సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, పొంగుతున్న మ్యాన్ హొల్‌ల వద్ద పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తామని, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీ వాసులకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి హామీని ఇచ్చారు. అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీ పనులు, మంచినీటి లీకేజీ పనులను వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడాలని, వర్షాకాలం, కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలా ఆయా కాలనీవాసులకు అందుబాటులో ఉంటానని, అన్ని విధాలుగా అండగా ఉంటానని శ్రీకాంత్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి విభాగం డీజీఎం నారాయణ, ముజఫర్ అహ్మద్ నగర్ కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్

# స్కాంలో అరెస్ట్ అయిన నిందితుడు



**కుత్బుల్లాపూర్ జూలై 23 (జనంసాక్షి):** డబుల్ బెడ్ రూంలో ఇల్లు ఇప్పిస్తానని అమాయకుల నుండి డబ్బులను దండుకుంటు న్న ముఠాలో ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన బుధవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాల పై బాలానగర్ ఎసిపి సురేష్ రెడ్డి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరా లు ఆయన తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. గతంలో కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దగ్గర క్యాంప్ ఆఫీసులో అసిస్టెంట్ గా పనిచేస్తు న్న హరిబాబు ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన డబుల్ బెడ్రూం లో ఇండ్లను ఇప్పిస్తానని దాదాపు 83 మంది వ్యక్తుల వద్ద ఒక్కొక్కరికి లక్ష రూపా యలు చొప్పున వసూలు చేసి తమకు ఎలాంటి లబ్ధి చేకూర్చకపోను తమ డబ్బు లను తిరిగి చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదు దారుడు తైలం రమేష్ ఆరోపించినట్లు బాలానగర్ ఏసిపి తెలిపారు. ఎనిమిది మంది బాధి తుల ఫిర్యాదుల మేరకు నిందితుడు హరిబాబును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలి ంచినట్లు బాలానగర్ ఏసిపి సురేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## క్రిషివాస్ యాఫ్ ద్వారా కంది

# పంట పై అవగాహన సదస్సు



**తాండూరు జులై 23(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని కోటబాస్పల్లి, జినుగుర్తి,, అగ్గనూర్ గ్రామాలలో ఎస్.బి.ఐ ఆర్థిక సహాయంతో రాయచూర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో, అంతర్జాతీయ పంటల పరిశోధన సంస్థ, సహకారంతో క్రిషివాస్(అగ్రిబ్రిడ్జ్) యాప్ ద్వారా కంది పంట పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ యాప్ ద్వారా పొలంలో ఎక్కడ సమస్య ఉంది అనేది కంటికి కనిపించక ముందే శాటిలైట్ ద్వారా గుర్తిస్తుంది. ఈ యాప్ ద్వారా కలిగే ఉపయోగాలు అనగ పెట్టుబడి తగ్గడం, అవసరం ఉన్నా మెరకే పురుగు మందులు వాడడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు. ఈ కార్యక్రమంలో క్రిషివాస్ నుండి విషయ నిపుణుడు నరసింహారెడ్డి, మేనేజర్ సందీప్,అంతర్జాతీయ పంటల పరిశోధన సంస్థ, నుండి పురుగుల తెగుళ్ల విభాగం నుంచి రాజేందర్, రాజు , వ్యవసాయ శాఖ నుండి ఎఈఓ లు వంశీ, శ్రవణకుమార్, గోపి పాల్గొన్నారు.

# పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం భారతీయ జనతా పార్టీ పట్టణ శ్రేణులు

**తాండూరు జూలై 23 (జనంసాక్షి):** పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ పట్టణ శ్రేణులు పేర్కొన్నారు. బుధవారం తాండూరు పట్టణ మున్సిపల్ కమిషనర్ ను కలిసి ప్రస్తుతం తాండూర్లో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ నాయకులు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలో నీరునిలిచి అంటువ్యాధులు విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. అదేవిధంగా మంచినీరు మూడు రోజులకు ఒకసారి వారం రోజులకు ఒకసారి వస్తుంది కాబట్టి వచ్చేది శ్రావణ మాసం హిందువులకు ఆరాధ్యమాసం కావున మంచినీరు ప్రతిరోజు సరఫరా అయ్యే విధంగా చూడాలని కోరారు. రాబోయే శ్రావణమాసం దృష్టిలో పెట్టుకొని దేవాలయ ప్రాంగణాలలో శుభ్రపరచాలని కోరారు. అదేవిధంగా వీధిలైట్లు రోడ్ ప్యాచ్ వర్క్ లు చేయించాలని వేల్లడించారు. దీంతో కమిషనర్ సానుకూలంగా



స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేష్, దిశా కమిటీ మెంబర్ అంతారం లలిత, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, పట్టణ ప్రధాన కార్యదర్శి మంతటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రి పాలైన వారిని పరామర్శించిన

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్, జులై 23 (జనంసాక్షి):** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఆర్.టీ.సీ.కాలనీ లో ఆదివారం బోనాల పండుగకు తెచ్చుకున్న మాంసం తిని ఫుడ్ పాయిజన్ అయి ఆస్పత్రి పాలైన ఒక కుటుంబసభ్యులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వారు చికిత్స పొందుతున్న హాస్పిటల్ వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పది మందిలో ఒకరు అయిన శ్రీనివాస్ మృతి చెందడం చాలా బాధాకరం అని వారు విచారం వ్యక్తం చేశారు. బోనాల పండుగ సమయంలో తెచ్చుకున్న మాంసం, చికెన్, బోటిని ఫ్రిడ్జిలో పెట్టి మరుసటి రోజు మాంసం తిన్న తర్వాత వాంతులు, విరోచనా లతో హాస్పిటల్‌లో చేరారు అని దానిలో భాగంగా ప్రస్తుతం ఏడు మంది ఆరోగ్యం నిలకడగా ఉన్నదని, మరో ఇద్దరి పరిస్థితి రెండు, మూడు రోజు లలో మెరుగు పడుతుంది అని వారు తెలిపారు. అందరూ త్వరగా కోలుకోవాలని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని వారు కోరారు. డీ.ఎం.హెచ్.ఓ.తో ఫోన్లో మాట్లాడి బాధితులకు, మెరుగైన వైద్యం అందించి, వారికి తగు న్యాయం చేయాలని వారు కోరారు.

## ధర్మస్థలంలో జరిగిన హత్యలు, అత్యాచారాల పైన సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ



**హయత్ నగర్, జూలై 23 (జనంసాక్షి):** కర్ణాటక రాష్ట్రంలో పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రం గా భావించే ధర్మస్థల లో 300 పైన ఆడపిల్లల, మహిళల మీద హత్యలు, అత్యాచారాలు జరిపి పూడ్చిపెట్టిన విషయం బహిర్గతమై వారం రోజులు కావస్తున్నప్పటికీ ఆలయ ధర్మకర్త, యాజమాన్యం మీద ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా అనుమానాలకు తావిస్తుందని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ, కార్యదర్శి అందే మంగ లు ఆవేదన వ్యక్తం చేశారు. పైగా బెంగళూరు సిటీ సివిల్ కోర్టు శ్రీ క్షేత్రం ధర్మాధికారి వీరేంద్ర హెగ్డే కుమారుడు హర్షవర్ధన్ హెగ్డే మీద ఎలాంటి వార్తలు ప్రచురిం చవద్దని ఆదేశించడం వంటి చర్యలు దీని వెనకాల బలమైన శక్తులు ఉండి ఉంటాయన్న అనుమానాలను వారు వ్యక్తపరుస్తున్నారు. దేశ వ్యాప్తంగా మహిళలు, బాలికల పై పెరుగుతున్న అత్యాచారాలు హత్యల నేపథ్యం లో నేరస్తులు ధైర్యంగా మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరని బాహాటం గానే ప్రకటిస్తున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. గతంలో యూపీ, ఢిల్లీ, నోయిడా లోని ప్రాంతాల లో ఇటువంటి సామూహిక హత్యల ఖననాల ఉదంతాలు బహిర్గతమైనవని వారు అన్నారు. ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలుగా భావించే మఠా లు, ఆశ్రమాలు, ఆలయాలలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల పట్ల ప్రజలు, పోలీ స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వారు తెలియజేశారు. ఈ విషయాల పట్ల తీవ్ర ఆందోళనను వ్యక్త పరుస్తూ, ధర్మస్థలలో సామూహిక ఖననాల విషయంలో సిట్టింగ్ జడ్జి చేత నిష్పాక్షిక విచారణ జరిపించి, నేరస్తులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు గతం లో ఫిర్యాదు చేసిన వారికి, ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిన వారికి రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు.

## ఉప్పొంగిన ఈసీ వాగు, జలమయమైన పంట పోలాలు

- అమ్దాపూర్‌లో ఉధృతంగా ప్రవహిస్తున్న ఈసీవాగు



**మొయినాబాద్ జులై 23 (జనంసాక్షి):** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు రాత్రింబవళ్లు అనకుండా వర్షాలు కురుస్తుండడంతో ఈసీ వాగు నిరంతరం ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో ఈసీ వాగు చుట్టు పక్కల ఉన్న పంట పోలాలు జలమయమైయ్యాయి. బుధవారం మండల పరిధిలోని అమ్దాపూర్ సమీపంలో గల ఈసీ వాగు తెల్లవారుజాము నుంచే ఉరుకులు, పరుగులు వేస్తూ పంట పోలాలపై ఉధృతంగా ప్రవహించింది. దీంతో పంటపోలాలు వరద నీటిలో మునిగి జలమయమైయ్యాయి. గత నాలుగు రోజుల క్రితం ఈసి వాగు ఒక రోజు వర్షానికే ఉధృతంగా ప్రవహించి వెలిసింది. మళ్లీ మంగళవారం రాత్రి మొదలుకొని బుధవారం కురుస్తున్న వర్షాలతో ఈసీవాగు ఊరకలు వేస్తూ పంటపోలాలను జలకళతో నింపేసింది. పూలతోటలు, ఆకు కూరలు, కూరగాయాల తోటలతో పాటు వరినారు మల్లు నీటమునిగాయి. రైతులు ఈసీ వాగు ఉధృతాన్ని చూసి ఓ పక్క ఆనందం వ్యక్తం చేస్తున్నప్పటికి మరో పక్కనీట మునిగిన పంటలను చూస్తూ బాధపడుతున్నారు. వాతావరణం పూర్తిగా ఒక్కసారిగా మేగాలతో జల్లులు కురుస్తున్నాయి.

## కాకతీయ విశ్వవిద్యాలయ అధ్యక్షుడిగా ఉబ్బటి హరికృష్ణ ఎన్నిక



**చేవెళ్ల, జూలై 23 (జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ విశ్వవిద్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబా బు హాజరై కాకతీయ విశ్వవిద్యాలయ (కేయూ) అధ్యక్షుడిగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరేళ్ల వార్డుకు చెందిన ఉబ్బటి హరికృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇది వరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉబ్బటి హరికృష్ణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కేయూ నూతన అధ్యక్షుడు ఉబ్బ టి హరికృష్ణ మాట్లాడుతూ...నాపై నమ్మకం ఉంచి కేయూ అధ్యక్షు డిగా బాధ్యతలు అప్పగించిన యూని వర్సిటీ రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తగా విద్యా ర్థి పరిషత్ ఏ బాధ్యత ఇచ్చినా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, రాబోయే రోజుల్లో విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన వారి పక్షాన పోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నాన ని చెప్పారు. యూనివర్సిటీ విద్యార్థులకు ఏ చిన్న సమస్య వచ్చిన ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ విభాగ్ సంఘ టన మంత్రి పృథ్వీరాజ్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి అంబాల కిరణ్, యూనివర్సిటీ ఇంచార్జ్ నిమ్మ ల రాజేష్ , పూర్వ అధ్యక్షులు మెరుగు సాయికుమార్,, జ్ఞానేశ్వర్ తదితరులున్నారు.

## హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**హయత్ నగర్, జూలై 23 (జనంసాక్షి):** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోనాల పండుగ సందర్భంగా హయత్నగర్ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్స్ కి వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హయత్నగర్ ఇన్స్పెక్టర్ పల్స నాగరాజ్ గౌడ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పట్లూర్ మెడికల్ ఆఫీసర్‌గా సందీప్ కుమార్



**మర్పల్లి జూలై 23 (జనంసాక్షి):** పట్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన డాక్టర్‌గా బంట్వారం మండల కేంద్రానికి చెందిన ఎర్ర సందీప్ కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు, నిజామాబాద్ జిల్లాలో ఆయన సమర్థవంతంగా వీధులు నిర్వహించి బదిలీపై మర్పల్లి మండలం పటూ ్లర్ ఆస్పత్రికి వచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందిస్తానని అన్నారు.

## వాటర్‌బోర్డు ఎండీతో భేటీ పనులు చేపట్టాలని కోరిన కార్పొరేటర్లు



**అల్వాల్, జూలై 23(జనంసాక్షి):** మచ్చబొల్లారం (133 డివిజన్), బొల్లారం (139 డివిజన్) లో వాటర్‌లైన్, మురుగు కాల్వల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్ఎండబ్ల్యూఎస్‌బీ ఎండీ అశోక్‌రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం సాయంత్రం ఖైరతాబాద్ హెడ్ ఆఫీసులో ఎండీని కలిసిన కార్పొరేటర్లు రాజ్ జితేంద్రనాథ్, ప్రేమ్‌కుమార్‌లు కాలనీలు, బస్తీల్లో అవసరమైన అత్యవసర పనులపై వినతిపత్రం అందజేశారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసి వీలైనంత త్వరలో పనులు ప్రారంభిస్తామని అధికారుల స్పందన ఉన్నట్లు కార్పొరేటర్లు తెలిపారు.

## ముక్తి ధామ్ ట్రస్టు భూమి లీజు వెనక్కి తీసుకోండి

- భూమి లీజుపై తీవ్ర అభ్యంతరం



**అల్వాల్, జూలై 23 (జనంసాక్షి):** మచ్చబొల్లారం సర్వే నం.91లోని దేవాదాయ భూమిని ముక్తి ధామ్ చారిటబుల్ ట్రస్ట్‌కు లీజుగా ఇవ్వాలన్న నిర్ణయాన్ని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ అంశంపై ప్రజా అభిప్రాయాన్ని బుధవారం దేవాదాయశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, లీజ్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరారు. రాష్ట్ర దేవాదాయ కమిషనర్, అదనపు కమిషనర్, రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌లతో భేటీ అయిన ఆయన, “ప్రతిపాదిత లీజ్ సమాజ శాంతి, ప్రజారోగ్యానికి హానికరం. భవిష్యత్‌లో ఘర్షణలకు దారితీసే పరిస్థితులు ఏర్పడొచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూమి స్థానిక అవసరాలకు కీలకం. ప్రణాళికా ప్రమాణాలకు వ్యతిరేకంగా ఇది కొనసాగితే మున్సిపల్ నిబంధనలకూ విఘాతం కలుగుతుంది” అని పేర్కొన్నారు. ప్రజా హితం దృష్టిలో పెట్టు కుని ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ సమా వేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు సురేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

### విద్యారంగ సమస్యలను
## ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

- విద్యాసంస్థల బంద్ విజయవంతం
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్




చేవెళ్ల, జూలై 22 (జనంసాక్షి): విద్యారంగ సంస్థలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ, వామ పక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యాసంస్థలను బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యారంగ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. బందుకు సహకరించిన పాఠశాల కళాశాలల యాజమాన్యాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, వరుణ్ తేజ, అభిరామ్, అల్తాఫ్, రాము విష్ణువర్ధన్, ఆకాష్, ఋషి, చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ పథకంలో నిర్మించుకున్న మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకురావాలి

- స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సెంట్రల్ టీం రీజినల్ కోఆర్డినేటర్ కృష్ణ




మోమిన్ పేట జూలై 23 (జనంసాక్షి): స్వచ్ఛ సర్వేక్షన్ పథకంలో గ్రామాల్లో నిర్మించుకున్న మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకురావాలని జాతీయ స్వచ్ఛ సర్వేక్షన్ కోఆర్డినేటర్ కృష్ణ ఆదేశించారు బుధవారం మోమిన్ పేట మండల పరిధిలోని ఎన్కతల గ్రామాన్ని సందర్శించారు ఈ సందర్భంగా వారు లబ్దిదారులతో మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణానికి పూర్తిస్థాయి పేమెంట్లు అన్నాయన్ని అడిగి తెలుసుకున్నారు మరుగుదొడ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరిగిన సహించేది లేదని అట్టి వ్యక్తులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు అనంతరం గోవిందా పూర్ గ్రామాన్ని సందర్శించారు ఈ కార్యక్రమంలో జాతీయ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సెంట్రల్ టీమ్ రీజినల్ కోఆర్డినేటర్ కృష్ణ స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కోర్డినేటర్ రవి డిఎల్పిఓ సంధ్యారాణి స్పెషల్ ఆఫీసర్ యాదగిరి ఏపీవో శంకర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి నర్సింహులు టిఏ గంగయ్య పంచాయితీ కరోబార్లు నర్సింలు కారోబార్ కట్టెల నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్ పోచయ్య అంగన్వాడి టీచర్స్ ఎల్ ప్రమీల ఏఎన్ఎం వివో ఏలు పోచమ్మ జ్యోత్స్న మల్లేశం ఆశాలు వనిత సుజాత అందాలు అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- మండల ప్రధాన కార్యదర్శి దోమ నర్సిములు



దోమ జూలై 23 (జనంసాక్షి) : స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, పరిగి నియోజకవర్గంలో బిజెపి సత్తా చాటాలని మండల ప్రధాన కార్యదర్శి దోమ నర్సింలు బుధవారం ప్రకటనలో తెలియజేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో భారీ మెజారిటీ సాధించాలని అందుకు గాని ప్రతి ఒక కార్యకర్త లు కృషి చేయాలని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని తెలియజేశారు.

## రీజెన్సీ కాలేజీలో 'బోనాల జాతర - తెలంగాణ ఫుడ్ ఫెస్ట్'

- ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌తో ఫ్రెషర్స్‌కు స్వాగతం



హైదరాబాద్ జూలై 22 (జనంసాక్షి): ఆతిథ్య విద్యలో పేరుగాంచిన రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్, హోటల్ మేనేజ్మెంట్ ఖైరతాబాద్ లో 'బోనాల జాతర – తెలంగాణ ఫుడ్ ఫెస్ట్' ఘనంగా నిర్వహించింది. తెలంగాణ ఆహారం, అలంకరణ, ప్రదర్శనలతో సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచింది. ఈ సందర్భంగా బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ విద్యార్థుల కోసం ఒరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ డేనియల్ రాజ్ బీ, హేమంత్, దీప్తి నాయకత్వంలో సమయ నిర్వహణ, సృజనాత్మకత, సమస్యల పరిష్కారం, విభేదాల నివారణ వంటి నైపుణ్యాలపై సెషన్స్ జరిగాయి. ఈ బోనాల జాతరతో క్యాంపస్ అంతా సందడిగా మారింది. బంతిపూలు, గడప ముగ్గులు, వేప ఆకులతో అలంకరణ, పోచమ్మ గుడి ప్రతిరూపంతో పల్లె పండుగను తలపించింది. తెలంగాణ జానపద గాయకుడు నర్సింగ్ నర్సింగ రావు భక్తి గీతాలతో అలరించారు. పూతరాజు, ఎల్లమ్మ తల్లి వేషధారణలో విద్యార్థులు అతిథులకు స్వాగతం పలికారు. ఈ ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అంశం తెలంగాణ సంప్రదాయ వంటకాలు. అలూ బజ్జి, గారెలు, బోటీ ఫ్రై లైవ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. కొబ్బరి పులావ్, తలకాయ కూర వంటి వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పదహారు రకాల చట్నీలు, పరమన్నం, లడ్డు వంటి తీపి వంటకాలు సంప్రదాయ తెలంగాణ వంటకాల మాధుర్యాన్ని రుచి చూపించాయి. పండుగ వాతావరణాన్ని మరింత రంగరించిన అంశం గోరింటాకు (మెహందీ) కౌంటర్. చెఫ్ రిజ్వాన్ ఖాదర్, చెఫ్ సతీష్ కుమార్, చెఫ్ ప్రశాంత్, చెఫ్ పవన్, చెఫ్ ఆసిఫ్ సయ్యద్ లాంటి ప్రముఖులు ఈ ఫెస్ట్‌ను సందర్శించారు. విద్యార్థుల వంట నైపుణ్యం, ప్రదర్శనలను ప్రశంసించారు. ఈ సందర్భంగా రీజెన్సీ కాలేజ్ ప్రిన్సిపాల్ పీ రమేశ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రీజెన్సీలో కేవలం వంటకాలు మాత్రమే కాదని, సాంస్కృతిక విలువల్ని కూడా బోధిస్తామని చెప్పారు. ఇలాంటి ఈవెంట్లు విద్యార్థుల మూలాల్ని గుర్తు చేస్తాయన్నారు. అంతర్జాతీయ వేదికలకు సిద్ధం చేసేలా మార్గ నిర్దేశం చేస్తాయని తెలిపారు. అత్యాధునిక కిచెన్లు, సంప్రదాయ వంటకాలను, ఆధునిక పద్ధతులను బోధించే నిపుణుల శిక్షణ, జాతీయ స్థాయి వంటల పోటీల్లో సాధించిన ఘన విజయం వంటి అంశాలతో రీజెన్సీ కాలేజ్ దేశవ్యాప్తంగా యువ నిపుణులకు ప్రాధాన్యత కలిగిన శిక్షణ కేంద్రంగా కొనసాగుతోందని చెప్పారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలించిన మండల అధికారులు

- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపీడీవో గ్యామా, ఎంఈఓ వెంకట్, ఉప తాసిల్దార్ నర్సిములు



దోమ జూలై 23 (జనంసాక్షి): వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దోమ మండల ఎంపీడీఓ గ్యామా, మండల విద్యాధికారి వెంకట్, ఉప తహసిల్దార్ నర్సింలు, ఎంపీవో నంద కిషోర్, మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ,దోమ ప్రాథమిక పాఠశాలలను మధ్యాహ్నభోజనం సమయం లో సందర్శించి మధ్యాహ్నభోజనం ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. బియ్యం, వంట సామాగ్రి, కూరగాయలను పరిశీలించారు. విద్యా ర్థులకు పౌష్టిక ఆహారం అందించాలని, పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రకూరగా యలు వాడాలని, వారంలో మూడు రోజులు గ్రుడ్లు పెట్టాలని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ విద్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మండలంలో బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించిన భీమ్ భరత్




మొయినాబాద్ జూలై 23 (జనంసాక్షి): మొయినాబాద్ మండలంలోని రెడ్డి పల్లీ గ్రామ బీజేపీ సీనియర్ నాయకులు కాంతి రెడ్డి, వడ్డే ఆంజనేయులు, కుండే నారాయణ పార్టీ కండువా కప్పి మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య గారి ఆధ్వర్యంలో చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ గణేష్ గౌడ్ , మడి వెంకట్ రెడ్డి ,రెడ్డిపల్లి దయానంద్, యాదయ్య, శ్రీపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన ఎల్లారెడ్డి ఏడిఏ



నాగిరెడ్డిపేట్, జూలై 23 (జనంసాక్షి): మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఎల్లారెడ్డి ఏడిఏ సుధా మాధురి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె దుకాణదారులు స్టాక్ బోర్డు తప్పనిసరిగా మైంటైన్ చేయాలని,ఈపిఓఎస్ మెషిన్ ద్వారా మాత్రమే యూరియా ఇతర రసాయనిక ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని తెలిపారు.మండలంలో సరిపడ యూరియా ఉందని రైతులు మోతాదుకు మించి యూరియా వాడకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో సాయికిరణ్,మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్ దుండిగల్ నర్సింలు,సొసైటీ సిబ్బందిలు సాయ గౌడ్, మురళి,రాములు, తదితరులు ఉన్నారు.

## సమతుల్యతతో కూడిన అభ్యాసం లక్ష్యం

- విద్య, క్రీడలు, కళలకు సమ ప్రాధాన్యం
- వైట్ నాయిస్ అకాడమీ సీఈఓ వినాయక రావు



హైదరాబాద్ జూలై 23 (జనంసాక్షి): సమతుల్యతతో కూడిన అభ్యాసం తమ లక్ష్యమని వైట్ నాయిస్ అకాడమీ సీఈఓ వినాయక రావు తెలిపారు. ప్రత్యామ్నాయ విద్యలో చైతన్యం తీసుకురా వడంలో వైట్ నాయిస్ అకాడమీ ముందుందన్నారు. విద్య, క్రీడలు, కళలు వంటి రంగాల్లో రాణించాలనుకునే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమం ఇదన్నారు. కిండర్ గార్టెన్ నుంచి 12వ తరగతి వరకు ఈ కార్యక్రమం అందుబాటులో కలదన్నారు. ప్రతి విద్యార్థికి అనుకూలంగా ఉంటుందన్నారు. విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరుస్తూ ముందుకు తీసుకు వెళ్తుందన్నారు. వైట్ నాయిస్ అకాడమీ బ్యాడ్మింటన్ నుంచి బాక్సింగ్ వరకు, టైక్వాండో నుంచి టెన్నిస్ వరకు, జిమ్నాస్టిక్స్ నుంచి క్రికెట్ మరియు రాక్ క్లైంబింగ్ విద్యార్థులతో నిండి ఉందన్నారు. శారీరకంగా నైపుణ్యం పెంచు కుంటూ కళలు, సంగీతం పట్ల ఉన్న ఆసక్తికి కూడా పదును పెడుతున్నారని తెలిపారు. ఈ యువ ప్రతిభావం తులు అనేక రంగాల్లో మెరవనున్న కొత్త తరం ప్రతినిధులు అన్నారు. కి విద్య భారంగా కాకుండా, విజయానికి మద్దతుగా నిలవాలన్నదే తమ లక్ష్యమన్నారు.